వాయించడానికి మాత్రమే ఉపయోగ పడేదిగాని ప్రధాన వాద్యంగా ఉపయోగ పడేది కాదు. అందుకే ఆ కంజిరి రూపాన్ని ఆధారం చేసుకొని కొన్ని మార్పులు చేర్పులు చేసి దాన్ని ప్రధాన వాద్య పరికరంగా గంగాధర్ మార్చారు.

ర్నన కళారూపాలతో దీనికి సంబంధం ఉన్నది. బుర్రకథలో కనీసం ఇద్దరు ముగ్గురు గాత్ర సహకారం అందించేవారు అవసరం కాబట్టి అన్నివేళల్లోనూ గాత్రం బాగున్నవారు లభించడం కష్టమవు తుండడం వల్ల కంజిర కథా సృష్టి

మాత్రా ఛందస్సుల్ని ఉపయోగిస్తాయి. షట్పది, హంసగమన అశ్వగతి రగడ, రజనీప్రియ రగడ లాంటి ఛంద స్సుల్ని కూడా సందర్భాను సారంగా వాడు తున్నారు.

"ఈడు బాలురు యెల్ల - ఈర్ష్య

ఎంతైనా అభినందనీయులు. ఇలాంటి వారికృషి భవిష్యత్కళాకారులకు మార్గ దర్శకం. స్ఫూర్తిదాయకం అనడంలో అతిశయోక్తిలేదు.

డా॥ గుమ్మా సాంబశివరావు

ఈ వారం కథ

క్లూ-రేటు

ఎం.భట

"ఎంతసేపూ కథ వర్తమానానికి, గతానికి 'లింకులు' చూస్తుంది. ఊహి స్తుంది కాని భవిష్యత్తుని ఏమి తేల్చ గందు?! ఈనెల జీతం యింకా రాలేదు. కూలీజనమే నయం. ఇలా చేస్తారు. అలా తీసుకుంటారు"- అన్నాను నేను.

"పాపం మనతోబాటు సమాజం లోనూ కొన్ని బలహీనతలు ఉంటాయి. ఎవరిది వారికి నచ్చదు" అన్నది ఆమె.

"యా, కలిగియున్నవాని గర్వం, లేనివాని ఈర్ష్య, ఉండీలేని మధ్య తరగతి వారిమూర్ఖస్వార్థం- సమాజంలోని అన్ని వర్గాలలో విభిన్న నిష్పత్తులలో దర్శన మిస్తూనే వుంది"- అని రిప్లై యిచ్చా నుకానీ.

నాలో కనపడనిదేదో నన్నాక్షణంలో వెక్కిరించింది.

"యిక తలుపేసి - లైట్లార్పి పడుకో" అన్నాను.

తలుపేసిన తక్షణం - బయట ఏదో గోం ప్రారంభమైంది.

"నా కొడుకో! నీచేయి విరిగిపోతే నేనేమి జేతురో, ఎవరి బాబుసొమ్ము మేం తింటున్నాముర్రో, నా కొడుకును కొట్టిన వాళ్ళ వంశం నాశనం కానూ"..

మా ప్రక్కింటి యిద్దరబ్బాయిల ముద్దు తల్లి ఘోషిస్తోంది - 'భారతమాత లా' మారావా?! మనని తలుపు వేసు కొని, లైట్లార్పుకోనివ్వని 'చక్కని సమాజం లో' ఉన్నాం మనం. సంగతేమిటో బైటి కెళ్ళి చూద్దాం రా-"

"అసలేం జరిగింది?"

"ఏం లేదు సార్, కల్లు దుకాణం ఆయనతోవీడికి గొడవొచ్చింది. మాటా మాటా పెరిగింది. ఫలితంగా తన్నుకు న్నారు. వీడికి చెయ్యి విరిగింది".

"యిప్పుడు ఎక్కడ వున్నాడు అతను?"

"పోయాడు- పోలీసుస్టేషన్‌కి - రిపోర్టు యివ్వడానికి"

"ఎవరున్నారు- వెంట?"

"ఎవరూలేరు, ఒంటిగానే వెళ్ళాడు."

"ఈ చలిగాలిలో, ఒంటరిగా - లుంగీ, బనీనులతోనా?!"

"ఔను, పెగా 3 కిలోమీటర్లు దూరం లో వున్న పోలీసుస్టేషన్‌కి, కాళ్ళకి చెప్పు లు కూడా లేకుండా వెళ్ళాడు పాపం."

పోలీసు స్టేషన్లు అతి దూరంగా వుండి మనని రక్షిస్తున్నాయన్నమాట.

• • •

సంగతి, సందర్భాలు అన్నీ తెల్సు కున్నాము. నిట్టూర్చాము.

ప్రతి చిన్న గొడవకీ మూలకారణా లలో - చారిత్రక కారణాలు, సమాజం లోని వర్గాల వ్యక్తిగత, 'వర్గగత' స్వార్థాలు, ఈర్ష్య, అజ్ఞానం, మూర్ఖత్వం యివన్నీ ఉంటాయి-

"అసలు ఆ వ్యవసాయ కూలీ డబ్బు లకీ, ఈ కల్లు సీసా ధరలకీ సంబంధం ఏమిటి 'మాస్టారూ?'

"[illegible] తిన్నవాడు - ఏమి దురలవాట్లు లేనివాడే కదా"

"మాస్టారూ' అన్నదంటే నాభార్యకి ఈ విషయంపై పూర్తి ఆసక్తి వున్నట్లే

"అదేమరి. వ్యవసాయ కూలీలకి - కలుపుతీయడం, నాట్లు వేయడం, కోతలు మొదలైన పన్నులన్నిటిలో - వారి శ్రమకు ఫలితంగా కూలీ డబ్బులు - నిర్ణీత రేట్ల ప్రకారం - యిచ్చినా యివ్వకపోయినా, ఉరుకుంటారు. కానీ వాళ్ళకి 'ఈ కల్లుడబ్బులు' యివ్వకపోతే చాలా నొచ్చుకుంటారు సుమా!"



"ఓహో! మరి యిప్పుడీ గొడవెం దుకు వచ్చింది?'

"మన ప్రియమైన 'ప్రజాస్వామ్య ప్రభుత్వం' సారా నొక్కదాన్నే నిషేధిం చింది. చంకలు గుద్దుకున్నాం. మిగతా మద్యాలన్నీ 'ఒళ్ళు విరుచుకుని' వాట్ల డిమాండ్, ఎగుమతి, దిగుమతులు అవే పెంచుకున్నాయి."

నిషేధం జరిగిన నాటి నుంచే కల్తీ సారాచావులు కూడా పెరిగిపోయాయి-

"ఈ 'త్రాగుడు జనాభా' పెరిగిన నిష్పత్తిలో, ఆ త్రాగుడు సరంజామా ఉత్పత్తి, సప్లయి పెరగలేదు కదా- 'ఆర్థిక శాస్త్ర న్యాయరీత్యా' కల్లుసీసా ధర పెరి గింది. అంతేకదా!' నా భార్య ఎకనామి క్స్‌లో లెట్‌గా పండిట్.

"మనం చెయ్యి విరగ్గొట్టుకున్నవాడు తన కూలీలకి కూలీ రేట్ల ప్రకారం యిస్తాను 'కుయ్యో' అంటాడు. ఆ కూలీ రేట్లు మాకు అక్కర్లేదు, కల్లు డబ్బులు యిప్పించండి చాలు 'మొర్రో' అంటారు వీళ్ళు."

"సమస్య తెగక, 'అసలు కల్లురేట్లు ఎందుకు పెంచావు?', ' ఈ కూలీలకు వారి శ్రమ ఫలితం నిర్ణీత రేట్ల ప్రకారం కాకుండా, ఈ కల్లు సీసాల గొడవేంటి?' లాంటి 'సంస్కరణ బ్రాండు' ప్రశ్నలు - వేశాడు పాపం మన చెయ్యి విరిగిన 'పురు షోత్తముడు'

"తత్ఫలితం ఈ గొడవా, గోలా, ఆ తల్లి శాపాలు- - -పు!'

యింతకీ ఆ రకంగా కూలీలకు అల వాటుచేసింది వీళ్ళే - యిప్పుడు అహో రిస్తుంది వీళ్లే.

• • •

మరునాడు గడ్డం గీసుకుంటుండగా -

'దుప్పట్లు చాకలాయనకి వేశావా?' -

'ఆఁ ! - వేశాను - అతను డబ్బు లడిగాడు-'

'ఇచ్చేయకపోయావా? నీ దగ్గర వున్నాయిగా-'

'ఏమిటో అతని 'గోల' నాకేం అర్థం కాలేదు'

ఒక్కొక్క దుప్పటికి ఐదు రూపా యలు అడుగుతున్నాడు.

'అమ్మో - ఉతకడానికే?-

'ఇప్పుడు వస్తాడుగా మీరే మాట్లా డండి'.

"రానే వచ్చాడు రజక సోదరుడు."

'ఏమయ్యా ఉదయమే వచ్చావ్?'

' మీ దుప్పట్లు తీసుకోండి బాబూ!'

'ఎంతివ్వాలి నీకు?-'

'మీకు తెలిందేముంది సార్, ఒక్కొ క్కటి ఐదు రూపాయలు, నాలుగు వేశారు. ఇరవై రూపాయలు అవుద్ది - 'ఇ హిహి-'

'నాయనా - నీ చొక్కాలాగూ తీస్కోపో-'

'బానే వున్నాయి కదాసార్,'

'నువ్ తొడుక్కుని తిరగడ్డాన్కి - నీ ఉతుకుడు రేటుకి అట్లా వుంది మరి'

ఇంతలో మా స్టూడెంట్ 'సమరా' వాళ్ళ తండ్రి వచ్చాడు.

'మీరు ఉరుకోండి సార్. నేను మాట్లాడతాను-!

అని తన జేబులోని ఐదు రూపా యలు తీసి యిచ్చి -

'పోరా - పోయి కల్లు తాగు -పో' అన్నారు.

వాడు - రింగ్ మాస్టర్‌కి భయపడిన సర్కస్‌పులిలాగా-వెళ్ళిపోయాడు - పైగా ఆ'మహానందంతో'-

ఆశ్చర్యంతో - అనుభవం పెంచుకు న్నాను -నేను. నాలోని దేశభక్తి,సామా జిక బాధ్యత మూలిగాయి.

మరునాడుస్కూల్ గ్రౌండ్‌లో అడ్డం గా వున్న ఓ బండని పగుల గొట్టించాల్సి వచ్చింది. దాన్ని పగుల గొట్టమని పిలు చుకొచ్చిన కూలీజనం తమ శ్రమరేటుని' బడ్జెట్‌లో లోటు' లాగా పెంచేశారు-

ఆ సందర్భంలో మా దుప్పట్లు మాకిచ్చిన 'క్లూ' ప్రకారం యిలా అన్నాను.

"ఇదిగో - ఈ బండ ఎందరు పగు లకొడతారో తెలీదు. ఎంత సేపు పగల కొడతారో తెలీదు. ఎంత తీసుకుంటారో తెలీదు. ఇది పగుల గొట్టిన వాళ్ళకి ఒక 'ట్రే'నిండా కల్లుసీసాలు ఉచితం, ఫ్రీ, ముఫ్త్ "అన్నాను. ఇదే తరగతి నీతి అను కుంటూ- మరుక్షణం ఆ శ్రామికజనం తక్కువ సమయంలో తమ పరికరాలని, శక్తియుక్తులని ఎంతో చాకచక్యంతో విని యోగించి -ఆ బండని ముక్కలు, చెక్కలు చేసేశారు.

ఇప్పటికీ పొలం పనులు, దుప్పటి ఉతకడం,బండ పగులగొట్టడం యివన్నీ -

'ఒకే కూలిరేటు' సారీ 'క్లూ' రేటు ప్రకారం నడుస్తున్నాయి అన్నమాట. మన సమాజం చాలా విచిత్రమైనది 'లోకాసమస్తాత్'